# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 25 జనవరి 2025

Digital Edition


# డాక్టర్ సృజనకు జన్మదిన శుభాకాంక్షలు

ఎస్ ఎస్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ...డాక్టర్ సృజన మిస్ తెలంగాణ ఐకాన్ 2020,మిస్ ఇండియా వరల్డ్ 2021మిస్ యూనివర్స్ 2022మలబార్ గోల్డ్ మోడల్ బ్రాండ్ అంబాసిడర్అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తూ.మిస్ వరల్డ్ తెలంగాణ ఐకాన్ గా పేరు పొందిన యువతరానికి ఆదర్శనీయ వ్యక్తి.ఇవి కాకుండా మదర్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించిన సృజన,ఎప్పుడూ అడగకుండానే అందరికీ సహాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి. మీరు ఇచ్చిన మాట నెరవేర్చడంలో అప్రమత్తులుగా ఉండి, యువతకు ఆదర్శం గా నిలిచారు. మోడలింగ్ ప్రపంచంలో ఒక అద్భుతం, విశాఖపట్నం గడ్డగానే కాదు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తిత్వం మీది. అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో మీ కృషి నిరుపమానం. మీ చిరునవ్వు ఎప్పుడూ చెదరక, మీ ఆలోచనలు నిత్యం ప్రేరణగా నిలవాలి.మీ భవిష్యత్తు మరింత శోభాయమానం కావాలని... ఎస్ ఎస్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్తరపునహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.





# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

ప్రజా గొంతుక డెస్క్ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.పోలీస్శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం సాధన స్కూల్ నుంచి సాధన స్కూల్ వరకు 3కే రన్నింగ్ పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, కలెక్టర్ దివాకర్ టీఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిపై కవిత ఫైర్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర రాజకీయాల్లో కరీంనగర్ కలెక్టర్పమేలా సత్పతిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవర్తన పెద్ద దుమారాన్నే రేపింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు.మంత్రి ప్రవర్తనను సిగ్గుపడాల్సిన విషయమని, కాంగ్రెస్ నేతల అహంకారానికి ఇదే పరాకాష్ట అని ఆమె మండిపడ్డారు.కవిత తన ట్విట్టర్ ఖాతాలో చేసిన వ్యాఖ్యల్లో, ఒక మంత్రి ఇలా ప్రవర్తించడం పూర్తి అధికార యంత్రాంగాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. 'అధికారులపై మమకారంతోనే వారు సమర్థవంతంగా పనిచేస్తారు. కానీ పొంగులేటి ప్రవర్తన ఇలా ఉంటే ప్రజాసేవను ఎలా నమ్మిస్తారు?' అంటూ ఆమె ప్రశ్నించారు.





# వారికి కచ్చితంగా రేషన్ కార్డులు ఇస్తాం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఇంకా మేము ప్రభుత్వంలోనే ఉంటూ మంత్రులుగా ఉన్నట్లు కొందరు భ్రమలో ఉన్నారని అది విడనాడాలని గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులకు సూచించారు. సీనియర్ సిటిజెన్స్ భవనాలు ఏడాదిలోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు



# రాజీనామాపై స్పందించిన వైఎస్సార్‌సీపీ

ప్రజా గొంతుక డెస్క్ విజయసాయిరెడ్డి రాజీనామాపై వైఎస్సార్‌సీపీ స్పందించింది. "మేము మీ నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ, మీ నిర్ణయాన్ని గౌరవిస్తాము.మా పార్టీ ఆవిర్భావం నుండి మీరు మా పార్టీకి బలమైన మూలస్తంభాలలో ఒకరిగా ఉన్నారు. కష్టాలు, విజయాలు రెండింటిలోనూ మీరు మాతో నిలబడే ఉన్నారు. ఇప్పుడు పార్టీ నుండి వైదొలగాలనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తాము" అని వైఎస్సార్‌సీపీ పేర్కొంది."హార్టికల్చర్‌లో మీ అభిరుచిని కొనసాగించడానికి.. రాజకీయాల నుండి వైదొలగాలనే మీ నిర్షయానికి మేము గౌరవిస్తున్నాము. పార్టీకి మీరు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. భవిష్యత్తులో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాము" అని వైఎస్సార్‌సీపీ ట్వీట్ చేసింది.



# తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష

## 'పద్మ' పురస్కారాలపై సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

ప్రజా గొంతుక డెస్క్ పద్మ పురస్కారాలు అందుకున్న తెలుగువారిని అభినందిస్తూనే తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిందని రేవంత్ అన్నారు.



# మండలానికి ఒక గ్రామంలో నాలుగు పథకాలు ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ నాలుగు పథకాల ప్రారంభంపై జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన ఒక గ్రామంలో జనవరి 26న ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయాలని చెప్పారు. ఆ గ్రామాల్లోని అర్హులైన వారందరికీ ఈ నాలుగు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు 26వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ పథకాల అమలు కోసం ప్రతి గ్రామంలో 4 అధికారుల బృందాలను నియమించాలని చెప్పారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వరించింది. ఏపీ, తెలంగాణలో ఆయన చేసిన సామాజిక సేవలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించింది.గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ మందకృష్ణ మాదిగతో పాటు పలువురు తెలుగువాళ్లకు సైతం పద్మ అవార్డులు దక్కాయి. దీంతో మందకృష్ణ మాదిగ అనుచరులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్రానికి ధన్యవాదాలు చెబుతున్నారు.





# దమ్ముంటే 'ఇండియా' కూటమి నుంచి వైదొలగాలి

ప్రజా గొంతుక డెస్క్ దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ విమర్శలు తీవ్రస్థాయికి చేరాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని నిజాయితీ లేని వ్యక్తుల్లో ఒకరిగా ఆప్ రిలీజ్ చేసిన పోస్టర్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ దీనిపై మండిపడింది. దమ్ముంటే 'ఇండియా' కూటమి నుంచి వైదొలగాలని కేజ్రీవాల్‌కు సవాల్ విసిరింది. ఢిల్లీలోని కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని అల్కా లంబా ఆప్‌పై మండిపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా పెద్ద తప్పు చేశామని అన్నారు.



# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కూన శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ గాజులరామారం లోని శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి భక్తుల కోసంకోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆర్ బాలరాజ్, శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జి నరసింహ, ఆర్ నరసింహ, సంజీవరెడ్డి, మల్లేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# .గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి.

.పాఠశాల కాలేజీలలో మొక్కుబడిగా మారిన గణతంత్ర దినోత్సవ వేడుకలు .
షెడ్యూల్ కులాల పరిరక్షణ జిల్లా అధ్యక్షులు మాస శేఖర్



ఉప్పల్ జనవరి 25 ప్రజా గొంతుక గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కచ్చితంగా అంబేద్కర్ ఫోటో పెట్టాలని అధికారులు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు ప్రభుత్వ స్కూల్లో కాలేజీ యాజమాన్యాలకు అంబేద్కర్ ఫోటో పెట్టాలని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఏఐఎస్సి ఆర్ పి సి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాస శేఖర్ విజ్ఞప్తి చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిచోట ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కళాశాల జెండా ఆవిష్కరణల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో తప్పనిసరి పెట్టాలని కోరారు. స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకుంటారో తెలిసిన మేధావుల అంబేద్కర్ ఖ్యాతిని భంగపరిచే విధంగా ప్రవర్తిస్తే ఊరుకోమన్నారు. కొన్ని స్కూళ్లలో గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత తెలుపకుండా జండా వందన కార్యక్రమం చేసి స్వీట్లు పంచి విద్యార్థులను పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# గాంధీ విజ్ఞాన సదస్సును విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి. కె వి బి కృష్ణారావు సహకారంతో చౌటుప్పల మండలం అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య నిర్వహించే గాంధీ విజ్ఞాన సదస్సుకి హాజరవుతున్న మునుగోడు అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు చౌటుప్పల్ పురపాలక వర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ అధ్యక్షులు, పట్టణ ప్రజలు అధికారులు అనధికారులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఓటు హక్కు.....పౌరుల ప్రాథమిక హక్కు

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి
పిఎసిఎస్ చైర్మన్ మంచేపాండు యాదవ్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా... పిఎసిఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రజలందరూ... వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో... తప్పనిసరిగా... మీయొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని.. పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తెలియజేశారు



# భౌతిక కాయానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి:25

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోణాల శివయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించిన కుందూరు జానారెడ్డి, మరియు, హాలియా ఎఎంసి చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మరియు కాకునూరి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# .గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి.

.పాఠశాల కాలేజీలలో మొక్కుబడిగా మారిన గణతంత్ర దినోత్సవ వేడుకలు .
షెడ్యూల్ కులాల పరిరక్షణ బోడుప్పల్ డివిజన్ ఇంచార్జ్
దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 2 జనరల్ సెక్రెటరీ నాగభూషణం
బోడుప్పల్ ప్రజా గొంతుక 25 జనవరి 20 25



గణతంత్ర దినోత్సవం వేడుకల్లోకచ్చితంగా అంబేద్కర్ ఫోటో పెట్టే విధంగా అధికారులు ఆదేశించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కళాశాలలో అంబేద్కర్ ఫోటో పెట్టాలని షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం బోడుప్పల్ ఇంచార్జ్ నాగభూషణం విజ్ఞప్తి చేశారు. జనవరి 26 వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కళాశాలలో జెండా ఆవిష్కరణ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టి వేడుకలు నిర్వహిస్తూ గణతంత్ర దినోత్సవం గొప్పతనం తెలుపాలని విజ్ఞప్తి చేశారు. కానీ కొన్ని పాఠశాలలో కళాశాలలో గణతంత్ర దినోత్సవం అనగానే జెండా వందన కార్యక్రమం జరిపి స్వీట్స్ పంపిణీ చేసి విద్యార్థులను పంపించడం పై ఆవేదన వ్యక్తం చేశారు.



# మహేశ్వరం మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కావలి దశరథ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు.... కావలి.దశరథ మాట్లాడుతూ... భారత దేశ చరిత్రలోనే.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

భారతదేశానికి... భారత రాజ్యాంగాన్ని అందించినటువంటి ఘనత అంబేద్కర్. అంటూ. మహేశ్వరం మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు



# మండల ప్రజలకు ఆపద వస్తే ఆదుకుంటా నవీన్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతు న్యూస్,జనవరి 25:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,బొజ్య తాండ గ్రామపంచాయతీలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన జెమిని కుటుంబాన్ని పరామర్శించి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఈ కార్యక్రమంలో శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి అండగా ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి

–మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేత
ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:

నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి అండగా నిలిచారు ఆమె మృతి పట్ల తీవ్ర ద్రిగ్బంది చెందారు శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో, పి.ఎసి.ఎస్. డైరెక్టర్ మడికంటి రాజయ్య ,మాజీ సర్పంచ్ బుద్దే రమేష్ ,మాజీ ఉప సర్పంచ్ పుట్ట కుమార్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంటే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వక్కల వీరన్న, వక్కల కరుణాకర్ ,వక్కల వెంకటనారాయణ , యాదగిరి, రాము , గూడూరు రాజు, వక్కల శ్రీనివాస్ , భాస్కర్ , రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు స్వేచ్ఛ సమానత్వానికి ప్రతీక,ఓటు హక్కువినియోగించుకొండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

యెంకనోళ్ళ వెంకటేష్"బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,
ప్రజా గొంతుక /షాద్ నగర్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన గొప్ప వరం ఓటు హక్కు,స్వేచ్ఛా సమానత్వానికి ప్రతికా అని ఓటు హక్కు వినియోగించుకోవడం నీ హక్కు,రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ మనకు మంచి చేసే నాయకులను ఎన్నుకునే మంచి అవకాశం ఓటు హక్కు అని, నీ తలరాత ను నివే మార్చుకునే అవకాశం మనకు ఓటు హక్కు ద్వారా లభించిందని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదుచేసుకోవాలని చూచించారు.ప్రజాస్వామ్యం ప్రజలకు ఇచ్చిన ఆయుధం ఓటు ఆ ఓటును మంచి నాయకులను పాలకులుగా నిలబెట్టేందుకు వినియోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అని నేటి బిజీ జీవితంలో ఓటును నువ్వు మర్చిపోతే,ఈ దేశం కూడా నిన్ను మర్చిపోతుందని నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యెంకనోళ్ళ వెంకటేష్ తెలిపారు



# ప్రాపర్టీ నేరాల నియంత్రణ కు ప్రత్యేక దృష్టి సారించాలి. పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.

## ప్రజా గొంతుక న్యూస్/రామగుండం






రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ/ ఎస్టీ యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి దాని గురించి డిసిపి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్ లో ఉన్న ఆర్ ఎఫ్ ఎస్ ఎల్, ఎఫ్ ఎస్ ఎల్, పి ఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికల పై పర్యవేక్షణ ఉండాలి. కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలి, నిందితులను పట్టుకొన్నారా అనే వివరాలు తెలుసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి, ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని, సూచించారు. నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగం పై ప్రజలకు అవగాహనా కల్పించి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలని అన్నారు.అసహజ మరణాలు, మిస్సింగ్ కేసుల గురించి డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో ప్రత్యేకంగా రివ్యూ చేయాలి. మహిళలు, బాలికలు మిస్సింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టి త్వరితగతిన కేసులు పరిష్కరించాలని, ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలి. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలి. డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలి. పోలీస్ డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు నియంత్రణకు ఏరియల్ నిఘా కూడా జరుగుతుంది అని ప్రజలకు భరోసా కల్పించాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, సిసిసి ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతిన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, దానికి సంబందించిన రిప్లై లను పంపించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి అధికారులకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పనితీరు ఫీడ్ బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్స్ ను ఏర్పాటు చేసిన ప్రజలకు అవగాహనా కల్పించాలి.గతం సంవత్సరం కంటే ట్రాఫిక్, ఎన్ఫోర్స్మెంట్ శాతం పెరగాలి, నేరాల శాతం తగ్గాలి. పెండింగ్ ట్రయల్ గ్రేవ్ కేసులలో వాదనల సమయం లో తప్పనిసరిగా షో లు గౌరవ కోర్ట్ కు హాజరై పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో మాట్లాడి నిందితులకు తప్పక శిక్ష పడేలా కృషి చేయాలి. ఎన్ బి డబ్ల్యు ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలి.త్రీ లేయర్ పద్ధతి ద్వారాఎన్ బి డబ్ల్యు ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలి. స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. ఈ చాలన్స్, రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణం అతి వేగం కావున స్పీడ్ గన్ తో అతివేగం తో ప్రయాణం చేసే వారికి జరిమానాలు విధించాలి అని సూచించారు.ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఏ ఓ శ్రీనివాస్, సిసి అర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్,ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్,సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగీ నాగేందర్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



అర్హులైన వారికీ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు,ప్రభుత్వ పథకాలు అందుతాయని సంగీ నాగేందర్ తెలియజేశారు.వరంగల్ తూర్పు 35వ డివిజన్ లో ప్రజా పాలన సభ నిర్వహించారు.గ్రామ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.మాకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రావేమోనని గ్రామంలోని ప్రజలు ఆందోళన చెందారు.అనంతరం సంఘీ నాగేందర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్క కుటుంబానికి పథకాలు వర్తిస్తాయని కాంగ్రెస్ పేదల నేస్తం అని ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తుంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి 6 గ్యారంటీలు నిరుపేదలకు అంది న్యాయం జరగాలని వారిని ప్రభుత్వం గుర్తించి పథకాలు అందజేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు.అధికారులు మాట్లాడుతూ ఈ జాబితా ఫైనల్ జాబితా కాదని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా గ్రామ సభలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.గ్రామ సభకు ప్రజలు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# శంషాబాద్ లేబర్ అడ్డాపై ఐదు రూపాయల భోజనం కల్పించాలి

ఎన్నిసార్లు విన్నపించినా స్పందించని అధికారులు, రాజకీయ నాయకులు లేబర్ అడ్డాపై కనీస వసతులు కల్పించాల్సిందే
భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిపిఐ, శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నర్రగిరిప్రజా గొంతుక /శంషాబాద్




రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ బస్టాప్ సమీపంలోని లేబర్ అడ్డా వద్ద వేలాది మంది రోజువారీ కూలీలు పనుల కోసం నిరీక్షిస్తుంటారు. కానీ, అక్కడ కనీస వసతులు లేకపోవడం, ఐదు రూపాయల భోజనం అందించకపోవడం వంటి అంశాలపై సిపిఐ నాయకులు నర్రగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ, "లేబర్ కూలీలు పని దొరకక తిండి లేక నానా అవస్థలు పడుతున్నారు. కనీస సౌకర్యాలు, ఐదు రూపాయల భోజనం వంటి వసతులు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కూడా లేవు, ఇది బాధాకరమైన పరిస్థితి"లిలి అని తెలిపారు.నాయకులు హామీలు ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడం తగదని, కూలీల కనీస అవసరాలు తీరకపోతే నేషనల్ హైవే పై ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల కౌన్సిల్ సభ్యులు, సిపిఐ నాయకులు, లేబర్ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డిమాండ్లు:లేబర్ కూలీలకు ఐదు రూపాయల భోజనం అందించాలి.కనీస సౌకర్యాలు, మరుగుదొడ్లు నిర్మించాలి.కూలీల సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి.**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**



పేద ప్రజల కోసం ప్రభుత్వం కొత్త పథకాలు ఈనెల 26న ప్రారంభించేందుకు సిద్ధమైందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని కొనియాడారు. ప్రభుత్వ పథకాల కొరకు ప్రతి గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో లబ్ధిదారులు ఎంపిక జరగనుంది.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలో చేసుకునే అవకాశం కల్పించారు.ఒకవేళ గ్రామ సభలో కుదరకపోతే సంబంధిత అధికారులతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది.ఈనెల 26న 4 కొత్త పథకాలు అయినా రైతు భరోసా,పంట పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అమలు చేయనున్నారు.ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్దిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది రూపాయలు 12 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుందని తెలిపారు.అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో సవరణ చేయనున్నారు.పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి,ఎవరు అధైర్యపడవద్దు సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన కొంతకాలానికి అర్హులైన సభ్యులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.కులాల సర్వే (కుల గణన) ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారు.నిర్ణీత ధ్రువీకరణ తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలన జరుగుతుందని అన్నారు.అర్హులైన లబ్దిదారుల అందరికీ కొత్త రేషన్ కార్డు అందించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ కృషి చేస్తుందని ప్రజలందరూ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

# ఐటీడీఏ పీవో రాహుల్ స్పెషల్అవార్డ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




గవర్నర్ చేతులమీదుగా అవార్డు స్వీకరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ స్పెషల్ అవార్డును అందుకున్నారు.హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు.2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రాహుల్ ఐఏఎస్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ని ఐటీడీఏ అధికారులు,సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ ఐఏఎస్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# కేశంపేట్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మన సాక్షి గొంతుక / షాద్ నగర్

షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండలంలో ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ?88.00 లక్షల నిధులతో చేపట్టిన ఈ కార్యక్రమాలు పలు గ్రామాల్లో అమలు చేయబడుతున్నాయి:గ్రామాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు1. ఖైరా?న్ పల్లి అంగన్వాడి భవన నిర్మాణంనిధులు: ?12.00 లక్షలు (%వీ+చీ=జు+టా) %2. కొత్తపేటఅదనపు తరగతుల భవన నిర్మాణంనిధులు: ?39.00 లక్షలు (%టూటా)%హైమాస్ లైట్ ప్రారంభంఅంబేద్కర్ యువజన భవనం మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ పునఃప్రారంభం3. నిర్దవెల్లి%ణతీ. దీ.=%. అంబేద్కర్ యువజన భవనం నిర్మాణంనిధులు: ?10.00 లక్షలు (%ాణఖీ)%4. తొమ్మిదిరేకులముదిరాజ్ సంఘ భవనం నిర్మాణంనిధులు: ?10.00 లక్షలు (%ాణఖీ)%తొమ్మిదిరేకుల నుండి కాకునూరు వరకు బీటీ రోడ్డు భూమి పూజ5. సుందరపూర్గ్రామపంచాయతీ భవన నిర్మాణంనిధులు: ?20.00 లక్షలు (ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) జైరేగ్స్ )ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగం.ప్రజా అభివృద్ధి: గ్రామాల్లో సౌకర్యాల మెరుగుదల ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ప్రాధాన్యత: గ్రామ పంచాయతీలు, అంగన్వాడి, యువజన భవనాలు, రహదారులు వంటి ప్రాథమిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.సంక్షేమ పథకాలు: నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధిని ప్రోత్సహించాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.గూడ వీరేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,జగదీశ్వర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,భాస్కర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,ఇతర ప్రముఖులు: కరుణాకర్, అందే మోహన్, శ్రవణ్ రెడ్డి, సురేష్ రెడ్డి, కర్ణకోట శ్రీనివాస్, మరియు అనేక గ్రామాల నాయకులు.మొత్తం నిధులు: రూ.88.00 లక్షలు, ఎంజైరేగ్స్ ,ఎస్ఎస్ఏ , ఎసీఎఫ్ కేశంపేట్ మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం గట్టి ప్రణాళికలతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

గండీడ్ జనవరి 25 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి టి ఎం) నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బి. మల్లేష్,కె. వెంకటయ్య, కె.సికిందర్, మరియు మాజీ ఎస్ ఎన్ సి చైర్మన్ గడ్డమీది శ్రీనివాస్, కొండమోని పవన్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి:రాష్ట్ర అటవీ,పర్యావరణ దేవాదాయ మంత్రి కొండా సురేఖ

## ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను సిపి అంబర్ కిషోర్ ఝాతో కలసి ప్రారంభించిన మంత్రి.రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ,పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను వరంగల్ పోలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి మంత్రి ప్రారంభించారు.స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కు హెల్మెట్ లను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని,మద్యం సేవించి వాహనాలను నడపవద్దని,వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు.ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని,వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు.ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా,వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు.రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని,ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు.ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని,దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ,నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ,ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు.హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం,సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లా పోలీసు,రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జి ఎం సూపరింటెండెంట్ మురళి,నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్,పోలీస్ శాఖ,సంబంధిత శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థలు,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తుదారుల జాబితాలో నా పేరు ఎందుకు చేర్చారో ముఖ్యమంత్రి,సివిల్ సప్లై మంత్రి జవాబు ఇవ్వాలి..

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి , 25 జనవరి 2025, ( ప్రజా గొంతుక న్యూస్ ) .

– తాను రేషన్ కార్డు దరఖాస్తు చేసినట్టు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..– ఊహాగానాలు నమ్మవద్దు..నాకు చట్టాలు,పరిమితులు,పరిదులు తెలుసు..– నేనెక్కడా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయలేదు..– నా పేరు నాకు తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం నుండి,జిల్లా,మండలం,గ్రామ అదికారులకు ఎలా చేరిందో సమగ్రమైనటువంటి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..– రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ,సివిల్ సప్లై డైరెక్టర్ కు,సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఐజీ హైదరాబాద్,జిల్లా కలెక్టర్ వరంగల్ గార్లకు మేయిల్ ద్వారా రాతపూర్వక పిర్యాదు పంపిన బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..

# షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎర్రోళ్ల జగన్

నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తల అభ్యున్నతి కోసం కృషి చేస్తా

షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్

ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు ఎర్రోళ్ల జగన్ నూతనంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించినందుకు పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్,రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం,అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తాను పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తల అభ్యున్నతి కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని, పార్టీ ప్రతిష్టను పెంచడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో

సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి విద్యా పత్రాలు అందజేత

ప్రజా గొంతుక /శంషాబాద్,

సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో బ్యూటిషన్, టైలరింగ్, కంప్యూటర్ వర్క్ నేర్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం లో పత్రాలను అందజేసే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి శంషాబాద్ మున్సిపల్ చెర్ పర్సన్ కోలన్ సుష్మ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులు హాజరై, విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో, యువతలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ విధమైన శిక్షణలు నిర్వహించడం ఎంతో ప్రగతిపరమైనదని కోలన్ సుష్మ రెడ్డి పేర్కొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లు రజక కుటుంబాల అందరికీ ఇవ్వాలి

రజక సంఘం సమావేశంలో అధ్యక్షుడు నడివోలు తిరుపతి

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్

పట్టణంలో శనివారం రజక సంఘం కార్యాలయంలో సమావేశమైనారు రజక సంఘం అధ్యక్షుడు నడివోను తిరుపతి మాట్లాడుతూ మాకు ప్రభుత్వము నుండి తగినంత ప్రోత్సాహం లేదని మా సమస్యల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మాకు కావలసిన కనీస అవసరాలు బట్టలు ఉతకటానికి దోబీ ఘాట్ లేక ఎన్నో సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇల్లు లేని పేద రజక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అలాగే 50 సంవత్సరాలు నిండిన భార్యాభర్తలకి ప్రభుత్వము నుండి పెన్షన్ సమకూర్చాలని ఇంట్లో నీ కుటుంబ సభ్యులందరికీ ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు ఇవ్వాలని రజక సంఘం భవనం నిర్మించాలని ప్రభుత్వ సింగరేణి హాస్పటల్లో మరియు హాస్టల్లో పనులు కల్పించాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవ చేసుకొని ప్రభుత్వం ద్వారా పరిష్కరించాలని కోరినారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నడివోలు తిరుపతి గౌరవాధ్యక్షులు మణికంఠ సమ్మయ్య ప్రధాన కార్యదర్శి పున్నం సమ్మయ్య కోశాధికారి కంచర్ల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు రజక సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# మంచిర్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ 5వ మహాసభల కరపత్రలు ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ .

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం



ఫిబ్రవరి 5,6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ) 5వ జిల్లా మహాసభల కరపత్రాలను మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ.జిల్లాలో విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదు. ఇప్పటివరకకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,200కోట్ల రూ౹౹ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, జిల్లా వ్యాప్తంగా గురుకులాలు కేజీబీవీలు హాస్టల్ ల్లో సమస్యలు పరిష్కరించాలని, జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మాణాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి 5వ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయి.మహసభలలో జిల్లాలో విద్యార్థులు,మేధావులు,ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు భరత్, పూర్ణిమ, జ్యోతి, మహేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# టాప్ 10లో ఒకే తెలుగు స్టేషన్ కు చోటు!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భారతీయ రైల్వే స్టేషన్లు దశాబ్ద కాలంగా బోలెడు సంస్కరణలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం రైల్వే మీద ప్రత్యే దృష్టి పెట్టడంతో అద్భుతంగా రూపొందుతున్నది. దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లను పునర్నిర్మిస్తున్నది. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రయాణీకులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తున్నది. అటు అద్భుతమైన ఇండియన్ మేడ్ సెమీ హైస్పీడ్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వందేభారత్, నమో భారత్ రైళ్లతో ప్రయాణీకులు వేగవంతమైన, ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తున్నాయి.త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రాబోతున్నాయి. హైడ్రోజన్, బుల్లెట్ రైళ్లను కూడా అందుబాటులోకి తీసుకురాబోతున్నది కేంద్ర ప్రభుత్వం.ఇక కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చి స్వచ్ఛ భారత్ కార్యక్రమం రైల్వే స్టేషన్లలో పకడ్బందీగా కొనసాగుతోంది.ఈ పథకం ద్వారా రైల్వే స్టేషన్లను అద్భుతంగా మెయింటెనెన్స్ చేస్తున్నారు అధికారులు. రైల్వే మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'స్వచ్ఛ్ రైల్, స్వచ్ఛ్ భారత్' సర్వేలో పలు రైల్వే స్టేషన్లు అత్యంత పరిశుభ్రమైన రైల్వే స్టేషన్లుగా గుర్తింపు తెచ్చుకున్నాయి. పలు అంశాలను ఆధారంగా తీసుకొని నిర్వహించిన ఈ సర్వేలో దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన 10 రైల్వే స్టేషన్లను గుర్తించారు. వాటిలో 7 రైల్వే స్టేషన్లు రాజస్థాన్ లోనే ఉండటం విశేషం. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఒకే ఒక్క రైల్వే స్టేషన్ టాప్ 10లో స్థానాన్ని దక్కించుకుంది. అదివిజయవాడ జంక్షన్ రైల్వే స్టేషన్జోన్: సౌత్ సెంట్రల్ రైల్వేరాష్ట్రం: ఆంధ్రప్రదేశ్ ర్యాంక్: 7

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

కడ్తాల్, జనవరి 23/ప్రజా గొంతుక



కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగళ్ళ శేఖర్, ఇటీవల పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శేఖర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. మరింతగా, కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక ఇటీవల మానసిక పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీని పర్యవేక్షణలో, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృష్ణయ్య కుటుంబానికి కూడా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించబడింది.కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ కూడా 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరో 5000 రూపాయలు అందించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి, హరిచంద్ నాయక్, రైతు సమితి అధ్యక్షులు నరసింహ, మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ, రామచంద్రయ్య, వెంకటేష్, పాండు మహేష్, అంజి శ్రీకాంత్, రాజు కర్ణాకర్, సత్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఫోటో వార్త: ఆర్థిక సాయం అందించిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.

# ఈనెల 28న వెయ్యి గొంతులు లక్ష డప్పుల రంగారెడ్డి జిల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతంచేద్దాంలి

## మహేశ్వరంకి 28న మందకృష్ణ మాదిగ రాక

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రావుగళ్ల బాబు మాదిగ ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుదేశాపగా రాంచందర్ మాదిగ ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు మహేశ్వరం మండల ఇంచార్జ్ ఒక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాబృందం రథయాత్ర, ఈరోజు మహేశ్వరం తుమ్మలూర్, గంగారం, సిరిగిరిపురం, మంఖాలగ్రామలా మిదుగా కళాబృందం రథయాత్ర, డప్పు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాదిగ , ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాళ్ల ప్రశాంత్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ .కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28 రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహేశ్వరం మండల్ కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ సర్పంచ్ ఆనందం మాదిగ, వొత్తుల రఘుపతి మాదిగ,మాజీ ఎంపీటీసీ హన్మగాళ్ల చంద్రయ్య మాదిగ,బాచిలకూర స్వామి, రాంచందర్, ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ పెళ్ళ శేఖర్ మాదిగ, మండల మాజీ అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ తొంట జంగయ్య మాదిగ, శివగల్ల యాదయ్య మాదిగ, కార్పొరేటర్ బాకీ విలాస్ మాదిగ, సుందర్ మాదిగ,పరమేశ్వర్ మాదిగ,అధిరాల స్వామి మాదిగ,గట్టగల్ల నవీన్ మాదిగ, నర్కుడ అర్జున్ మాదిగ, తది తరులు పాల్గొన్నారు

# మహిళా కారాగారంలో ఖైదీల హక్కుల పైఅవగాహన వరంగల్ ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, కార్యదర్శి యం.సాయికుమార్ అధ్యక్షతన నర్సంపేటలోని ప్రత్యేక మహిళా కారాగారంలో ఖైదీల హక్కులుఅంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "క్షణికావేశంలో తెలిసీ, తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కారాగారంలో తమ తప్పులను గుర్తించి, తిరిగి పునరావృతం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా తమ ప్రవర్తనలో మార్పు రావాలని, శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో మంచి పేరును తెచ్చుకునేలా మారాలని తెలిపారు. ఖైదీలకు వారి హక్కులను వివరించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయవాదిని తామే సమకూర్చి, న్యాయం జరిగేలా సహకరిస్తామని తెలిపారు. బెయిల్ వచ్చే నేరాల క్రింద అరెస్ట్ అయిన వారు సూరిటీలను సమకూర్చుకొని బెయిల్ పొందవచ్చునని తెలిపారు. విచారణలో ఉన్న ప్రతీ ఖైదీకి తమ కేసులను సత్వరం న్యాయంగా విచారణ చేసి పరిష్కరించాలని కోరే ప్రాథమిక హక్కు ఉంది అని తెలిపారు. ఖైదీలకు సమస్యలను చెప్పుకునే హక్కు, దానికి సరియైన పరిష్కారాన్ని పొందే హక్కు కలవని తెలిపారు. ఎటువంటి సమస్యలకైననూ న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని, అందుకే ప్రతీనెలా ఖైదీల హక్కులకు భంగం కలగకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ని సందర్శింపచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, జైలు సూపరింటెండెంట్ కే.ఎన్.ఎస్. లక్ష్మి శృతి, నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుట్టపాక రవి, ఏజీపీ సంజయ్ కుమార్, జైల్ విజిట్ అడ్వకేట్ టి.సునీత తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ లోని తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లలిత శివ ఆంజనేయ స్వామి దేవాలయం, శ్రీ కోదండ రామాలయం, మరియు పెద్దమ్మ తల్లి దేవాలయాలలో కేంద్ర మంత్రివర్యులు, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా, మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు, కందుకూరు మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి, కొంతం జంగారెడ్డి, మాజీ సర్పంచ్ లు రాజేందర్ రెడ్డి, పున్నపు బిక్షపతి, ఢిల్లీ వెంకటేష్, ఢిల్లీ నిరంజన్, రాము, చెన్నారెడ్డి జనార్దన్ రెడ్డి, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ గా కర్ణ కంటి కిరణ్ నియామకం

ప్రజా గొంతుక జనవరి 25 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



నియామక పత్రాన్ని అందజేసిన బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవినల్లగొండ జిల్లా నల్గొండ పట్టణంలో బీసీ భవన్లో ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ గా కర్ణకంటి కిరణ్ గారిని అధికారికంగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ రిజర్వేషన్ల ద్వారా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిసి అభ్యర్థులకు మా బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్లని గెలిపించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ... బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు ,మల్లేష్ గౌడ్, పరమేష్, నక్క వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు

# ఆడబిడ్డ ఉన్నత విద్యకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాయం

ఎయిర్ ఫోర్స్ చదువు కోరికకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం

ప్రజా గొంతుక /కల్వకుర్తి:



కల్వకుర్తి పట్టణంలో నివసిస్తున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద యువతి జూన జాన్సన్ తన తండ్రి కామినేని మహేష్ తో కలిసి, ఎయిర్ ఫోర్స్ లో చదువు కొనాలని ఆసక్తి కనబరిచింది. కానీ, ఆర్థికంగా సహాయం లేకపోవడంతో, ఆమె ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మరియు మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ను సంప్రదించింది. ఉప్పల వెంకటేశ్ ఆమెపై నమ్మకంతో, ఆమె కలను సాకారం చేసేందుకు ?20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయం,అందించినందుకు జూన జాన్సన్ కుటుంబం ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఉప్పల వెంకటేశ్ ఈ అవధాన చర్యలను ఆడబిడ్డల విద్యకు సహాయం చేయడం, సమాజానికి మార్గనిర్దేశకంగా నిలవడం అని పలువురు అభినందించారు.

# గణతంత్ర దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపాడు..



గణతంత్ర వేడుకల గణనీయమైన మార్పుల మధ్యమాలపై పరిస్థితులపై ఘనమైన ప్రజాస్వామ్యం సాగిస్తున్న సంఘమాల సారథ్యం ప్రతి సంవత్సరం స్మరించుకుంటున్న తరుణమైన వేదికలపై పేర్చుతున్న సమాధానాలు సమాజం సవాళ్లు నిలదీస్తున్న నిగూడంపై నిత్యము సంధిస్తున్న సమాజపు పోకడలు పూర్వపు ఫలితాల పునఃశ్చరణ పై బ్రతుకు చిత్రాన్ని భారపు భవితవ్యంపై జాతీయతను సంఘటితం లో భారతీయతను యూనిట్గా భావించి గ్రామం నుండి దేశం వరకు విధులు పరిమితుల కార్యరూపం దాల్చికార్యాలయాల వివరణాలు ప్రజల ఆకాంక్షల కై ప్రజా ప్రతినిధుల పట్టుత్వం పరిరక్షించే న్యాయవ్యవస్థకు నాణ్యమైన నడివిడిలా అమరికను అంతర్జాతీయ ఉదాహరణలు భావాలు సమకాలీన సమీపపు భారతీయతకు బెరీజు జీవి మనుగడకు తోడ్పడే సజీవపు లక్ష్యాల సంజీవని భారత రాజ్యాంగం అమలు పరిచినఅంతరాలు లేని మనుషుల జీవన ప్రమాణాన్ని అంతిమ లక్ష్యంగా అక్షర జ్ఞాని ప్రపంచపు జ్ఞానమైన నేత డాక్టర్ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ బాహ్యపు భారతావనికి బహిరంగంగా బహిర్గతం ప్రజాస్వామ్యపు విలువల రాత పూర్వకమైన భాగాలు షెడ్యూల్స్ మరియు ఆర్టికల్స్ రూపేనా అలుముకున్న అక్షరాలు ఆమోదించిన దినోత్సవం!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ జన్మదిన వేడుకలను టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ పోలిన లంక రాజు నేతృత్వంలో జరిపారు. మండల నాయకులు కార్యకర్తలు తెల్లం వెంకట్రావు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, బూరుగడ్డ బసవయ్య,కుమార్ రాజా,మడకం పద్మ,ఇందల బుచ్చిబాబు,తడికల లాలయ్య,ఇర్ప శ్రీనివాస్,ముమ్మినేని అరవిందు,బ్రహ్మానంద రెడ్డి,పటేల్ వెంకటేశ్వర్లు, ఇర్ప వసంతు ఈశ్వర్, సిరి వరపు శివకుమార్,గుండెపుడి భాస్కరరావు,తాటి రామకృష్ణ, సాల్మన్ రాజ్,,కోడి రెక్కల వెంకట్, చంటి, ముత్యాల వరప్రసాద్,కాకర్ల బాబి, యాలం రమేష్ లోహిత్,పండు,గోసుల మురళి,రావుల సతీష్,పొగాకు సత్తిబాబు,భాస్కరు,వర ప్రసాదు, అలవాల సతీసు,మచ్చ రాజా, రామ్మూర్తి,భద్రం,కర్రీ సంతోష్, చింతయ్య, సుమన్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రుంజా రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ - ధర్మ బద్ధమైనది

-ఓయూ జెఏసి నేత దరువు అంజన్న మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

-మేకల నరసింహ మాదిగ-బీసీ సంఘాలు మద్దతు ఈయడం హర్షినియం

-దుడ్డు రాహుల్ మాదిగ భారీగా తరలిన బిసి,దళిత సంఘాల నేతలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్






గత 30 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ,మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మలో చౌరస్తాలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 1994న మొదలైన ఉద్యమం నేటికీ నిరంతరంగా కొనసాగుతున్న వైనాన్ని ఆయన కొనియాడారు. 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులయ్యారని వారి త్యాగం వృథా కాదని రేపు జరగబోయే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ దానికి అంకితమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేడు ఏర్పడ్డ తెలంగాణ లో సైతం అందరూ ముఖ్యమంత్రులు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సంఘీభావం తెలిపారని మొన్న జరిగిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అందరికంటే ముందు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కు మద్దతు పలికారని ఆయన అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు- వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ మాదిగ ఉపకులాల బీసీ ఎస్సీ ఎస్టీ ల ఐక్యత చాటుదామని అన్నారు. డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ... మాల మాదిగలు అయినా మనం ఎవరి వాటాలు వాళ్ళం పంచుకొని అన్నదమ్ములుగా కలిసుందామని అన్నారు. ఫిబ్రవరి 7న జరిగే మహాప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని డప్పు కళాకారులందరూ పాల్గొని తమ దరువును మోగించాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుడు దుడ్డు రాహుల్ మాట్లాడుతూ.... మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి బీసీ సంఘాలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్ మాదిగ, మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి , ఎంజెఫ్ రాష్ట్ర నాయకులు ముకెర్ల లాలయ్య మాదిగ, మేడ్చల్ జిల్లా ఎంజిఎఫ్ కన్వీనర్ తొండ వెంకట్ మాదిగ, తిరుపతన్న, బూరు రవి మాదిగ, రాసమల్ల యాదగిరి మాదిగ, మంచింటి అంజన్న మాదిగ, జర్నలిస్ట్ సాయిరాజ్, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, బుడ్డోళ్ళ అశోక్, హేమంత్, బహదూర్ పల్లి అంజన్న, లింగప్రసాద్, ఎల్లయ్య, మేకల సునీల్ మాదిగ, మేకల శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్ పార్క్ పనులు ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ 2 వార్డ్ తిలక్ నగర్ పార్క్ ఏరియాలో వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ పార్కు ఆరు లక్షల వ్యయంతో చేసే పనులకు శనివారం వార్డు ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి సహకారంతో అభివృద్ధి పనులు తెలిపారు, జరుగుతున్నాయని ప్రజలు సౌకర్యం కొరకు గత మూడు నెలల క్రితం ఓపెన్ జీమ్ ఏర్పాటు చేశామని, ప్రస్తుతం చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని నాలుగైదు రోజులలో ఏర్పాటు అవుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కాంట్రాక్టర్ అశోక్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# తాటిపల్లి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ నూతన దుస్తుల పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 25/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చుంచుపల్లి మండలం ,పెనగడప పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నూతన వస్త్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తాటిపల్లి సేవ ట్రస్ట్ అధ్యక్షుడు తాటి పిల్లి శంకర్ బాబు మాట్లాడుతూ తాను తండ్రి స్థాపించిన ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు వెయ్యి మందికి వస్త్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాష్ రూంలు నిర్మాణం కోసం 15 వేల నగదు కూడా ఇవ్వడం జరిగింది. షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యా దానం మిన్న అని, పేద విద్యార్థులకు చదుకు సహాయం చేస్తున్న తాటిపల్లి సేవ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినులకు 60 మురికి నూతన వస్త్రాలతో పాటు వాష్ రూమ్ ల బాగు చేయడానికి నేను సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, కరీం, శాంతి శ్రీ, సరస్వతి, శ్రీనివాస్, బాలు, ప్రేమ్ కుమార్ , శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి- మహ్మద్ ఫరీదుద్దీన్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,

18 సంవత్సరంలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవడంతో పాటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జ్ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ అన్నారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ప్రజలందరూ ప్రజాస్వామ్య వ్యవస్థ లోభాగస్వాములే అని అన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రతి ఓటర్ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యత గా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని అన్నారు. 80 సంవత్సరములు దాటిన వయో వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుండి ఓటు వేయుటకు హెూం ఓటింగ్ సౌకర్యం ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని, బి.ఆర్. అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా రూపొందించిన భారత రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు అవకాశం కలిగిందని తెలిపారు. ఓటర్ జాబితాలో తమ పేరు కలిగి ఉన్నారా లేదా అనేది కొత్త ఓటర్లు చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాగిణి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఆర్ఐనజీర్, కిషన్, గిరి, గోవర్ధన్, శివ, నాగేశ్వర్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

యువ నాయకులు: తోకల మురళీకృష్ణ

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో: (రాజమోని రవిందర్ గౌడ్)



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ, పోచమ్మ గడ్డ నివాసి అయిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ, మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన ఘనతకు కృతజ్ఞతలు,తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ, మండల ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, “ఈ పండుగ ప్రజాస్వామ్య స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు కొత్త ప్రేరణ ఇవ్వాలి” అని ఉద్ఘాటించారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరుసద్వినియోగంచేసుకోవాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గం పరుగులు పెడుతున్న అభివృద్ధి సంక్షేమం
వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



పేద ప్రజల కోసం ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ఈనెల 26న ప్రారంభించేందుకు సిద్ధమైందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ సభ లో లబ్ధిదారులు ఎంపిక జరగనుంది.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలో చేసుకునే అవకాశం కల్పించారు.ఒకవేళ గ్రామ సభలో కుదరకపోతే సంబంధిత అధికారులతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది.ఈనెల 26న 4 కొత్త పథకాలు అయినా రైతు భరోసా పంట పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అమలు చేయనున్నారు.ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది రూపాయలు 12 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుంది.అలాగే ఇందిరా మహిళా పథకాన్ని లబ్ధిదారులకు పాలు విడతల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వారికి రూపాయలు ఆరు లక్షలు ఇవ్వనుంది.అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో సవరణ చేయనున్నారు.పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.ఎవరు అధైర్యపడవద్దు రానివారికి గ్రామసభలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణ - రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన కొంతకాలానికి అర్హులైన సభ్యులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.కులాల సర్వే(కుల గణన)ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారు.నిర్ణీత ధ్రువీకరణ తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అలాగే మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలన జరుగుతుందని,ప్రస్తుతం కుల గణన జాబితా పరిధిలోని రానివారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు(జాబితాలో లేనివారు)కొత్త రేషన్ కార్డు కోసం వర్ధన్నపేట మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహించే గ్రామసభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.అర్హులైన లబ్ధిదారుల అందరికీ కొత్త రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వ కృషి చేస్తుందని వర్ధన్నపేట మండల ప్రజలందరూ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నరుకుడు వెంకటయ్య తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మధుకుమార్ ఉప్పుటూరి





శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 25 (ప్రజాగొంతుక) : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుకుమార్ ఉప్పుటూరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం మధుకుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ తరపునా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ క్రమంలో స్పందించిన మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు పార్టీ అండగా ఉంటుందని మరెన్నో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## గురుదేవ్ విద్యాలయం లో ఘనంగా ప్రారంభమైన పాఠశాల వార్షికోత్సవం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం లో ఘనంగా ప్రారంభమైన పాఠశాల వార్షికోత్సవం "నమస్కృతి".ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి పరిటాల.వెంకటరమణ మరియు పాత్రికేయ మిత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి, నమస్కృతి లోగోను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎం.ఈ.ఓ. పరిటాల వెంకటరమణ మాట్లాడుతూ గురుదేవ్ విద్యాలయం ఈ విధంగా నమస్కృతి అనే పేరుతో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులలో ప్రతిభను సాన పెట్టే విధంగా నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని తెలిపారు .మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని విద్యార్థులను ఆశీర్వదించారు.నర్సరీ నుండి రెండవ తరగతి వరకు చిన్నారులు సందేశాత్మకమైన కార్యక్రమాలతో పాటు అలరించే ఆటపాటలతో అందరినీ అలరించారు.

## ప్రతి ఒక్కరుఓటింగ్ శాతం పెంచేలా ఎన్నికల్లో పాల్గొనాలి.



(ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి)జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దుగ్గొండి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ దుగ్గొండి మండల సహాయ కార్యదర్శి దార కుమారస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత్ ఎన్నికల సంఘం స్థాపించిన సందర్భంగా ప్రతి ఏడు జనవరి 25న 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశంలో నిర్వహిస్తున్నారని తెలిపారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన భారతదేశ పౌరులందరికీ కుల, మత, లింగ, పేద, ధనిక, ప్రాంత, వివక్షత తేడా లేకుండా ఓటు హక్కును కల్పిస్తూ ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తుందని, నూతన ఓటర్లను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరిని ఓటింగ్ శాతం పెంచేలా ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో పాల్గొని 100% ఓటింగ్ చేసి మీ అభిప్రాయాలను ప్రభుత్వ నిర్మాణంలో వ్యక్తపరచాలని, ఒక్క ఓటు సైతం ఫలితాలను మార్చే సందర్భాలు ఉన్నాయని, ఓటుకు నోటు తీసుకొని ఓటు వేయడం ద్వారా ఎన్నుకున్న నాయకుడు అవినీతిపరుడై అవినీతి ప్రభుత్వంగా మారుస్తాడని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



ఉర్సు గుట్ట జక్కలొద్ది క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.అదే సమయంలో అటుగా వెళుతున్న మంత్రి కొండా సురేఖ వెంటనే తన కాన్వాయ్ దిగి క్షేత్రగాత్రుడికి సహాయం అందించారు.తీవ్రంగా గాయపడిన వ్యక్తి వివరాలు తీసుకొని సొంత కాన్వాయ్ లోని వాహనం పంపి హాస్పిటల్ లో అడ్మిట్ చేయాలని తన సిబ్బందిని ఆదేశించారు.క్షేత్రగాత్రుడికి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చేర్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.తక్షణమే మెరుగైన వైద్య సాయం అందజేయాలని ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు.ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి ఏదైనా సాహాయం అవసరం ఉంటే సంప్రదించాలని చెప్పారు.

## కొండనాగుల పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేసిన, డీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్.కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి 9వ తరగతి విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఘటన వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన సంఘటనపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి జరిగిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కు ఫోన్ ద్వారా మౌఖిక ఆదేశాలు జారీ చెయ్యగా,బల్మూరు మండల విద్యాధికారి నివేదిక ఆధారంగా ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

ప్రజాగొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్)

:ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు ప్రజల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పై అనిచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.10సంవత్సరాలు అధికారంలో ఎలుగబెట్టి ప్రజలకు ఏం చేశారని ప్రజలు నినాదాలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి,పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి జనగాం రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు ఏపీఆర్,కందగట్ల నరహరి,బొల్లబోయిన కిషోర్,కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా,ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భాషిపాక సదానందం,మండల సీనియర్ నాయకులు పులి సాంబయ్య,విలాసాగరం వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు గుండేటి శ్రీకర్,మండల నాయకులు మెట్టుపల్లి బాబు,కుంటపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య,కాగితాల జగన్నాథచారి,పేర్ల రాజు,జున్న రాజమల్లు,జున్న రమేష్,కావటి రాజు,చిర్ర సునీల్ తదితరులు హాజరయ్యారు.





## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అడ్వకేట్ విద్యాసాగర్

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి, 25 జనవరి 2025 ( ప్రజా గొంతుక న్యూస్ ).

సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ:1950 జనవరి 25న భారత్ ఎన్నికల సంఘం స్థాపించిన సందర్భంగా ప్రతి ఏడు జనవరి 25న 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన భారతదేశ పౌరులందరికీ కుల, మత, లింగ, పేద, ధనిక, ప్రాంత, వివక్షత తేడా లేకుండా ఓటు హక్కును కల్పిస్తూ ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తుందని, నూతన ఓటర్లను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరిని ఓటింగ్ శాతం పెంచేలా ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో పాల్గొని 100% ఓటింగ్ చేసి మీ అభిప్రాయాలను ప్రభుత్వ నిర్మాణంలో వ్యక్తపరచాలని, ఒక్క ఓటు సైతం ఫలితాలను మార్చే సందర్భాలు ఉన్నాయని, ఓటుకు నోటు తీసుకొని ఓటు వేయడం ద్వారా ఎన్నుకున్న నాయకుడు అవినీతిపరుడై అవినీతి ప్రభుత్వంగా మారుస్తాడని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

ప్రజా గొంతుక / హైదరాబాద్



వాస్విక్ ఫౌండేషన్ వారి తక్షణ సహాయంగా గా పదవ తరగతి పరీక్షలు అయ్యేంతవరకు విద్యార్థులకు అల్పాహార పంపిణీ చేయనున్నట్లు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచనల మేరకు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి తెలిపారు. నిన్న ఈనాడు దినపత్రికలో "ప్రత్యేక తరగతులు, కాలే కడుపులు" అనే శీర్షికతో ప్రచురితమైన కథనం చదివిన వెంటనే వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచనల మేరకు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి స్పందించి జనరల్ సెక్రటరీ మహేష్ తమ్మడి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవీన్ గారితో కలిసి దగ్గర్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల గురించి ఆరా తీయగా ఘట్కేసర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 110 కి పైగా ఆడపిల్లలు ఉన్నారు అని తెలుసుకుని మధ్యాహ్నం వరకు పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి వెనువెంటనే వారికి అల్పాహారం పండ్లు పంపిణీ చేసి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించినన్ని రోజులు ఇదే విధంగా ప్రతిరోజు పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చి అందుకు తగిన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినిలు సిబ్బంది మిక్కిలి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయం వార్త చదివి మధ్యాహ్నానికల్లా ఒక విషయం మీద స్పందించి సాయంత్రానికల్లా సహాయాన్ని అందించడం కేవలం వాస్విక్ ఫౌండేషన్ వారికి మాత్రమే సాధ్యమని పలువురు కొనియాడుతున్నారు.

# మలిపెద్ది శ్రీనివాస్ గుప్తను సన్మానించిన

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మలిపెద్ది శ్రీనివాస్ గుప్త,ఎన్నికైన సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మలిపెద్ది శ్రీనివాస్ గుప్త ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎంసాని శ్రీనివాస్, పెద్ది రామ్ మోహన్, గందె శంకర్, పోల శశిధర్, దండు రామ్ మోహన్, పెండ్యాల జగదీశ్వర్, వాడకట్టు విజయ్ కుమార్, గజల ప్రవీణ్, దండు నవీన్, గుంత సత్యనారాయణ తదితరులను సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "ఆర్యవైశ్య సంఘానికి బీజేపీ ఎప్పుడూ అండగా నిలుస్తుంది. మీ సమాజం అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుంది" అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు,బీజేపీ సీనియర్ నాయకులు: ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, మల్ చలం మురళి హరిభూషణ్ పటేల్,ఋషికేష్, వంశీకృష్ణ, గజల ప్రవీణ్, బాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కుడుముల బాల్ రాజ్, జంబుల నరసింహ, రంగన్న గౌడ్, అనేమోని కృష్ణ, రాజు నాయక్. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం సమైక్యత, బీజేపీ మద్దతుతో మరింత బలోపేతం అయ్యిందని పలువురు అభినందించారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- మద్దతుగా నిలిచిన జర్నలిస్ట్ మిత్రులు - పోలీస్ స్టేషన్ లో పిర్యాదు- ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాయికల్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పెక్టర్ అప్ పోలీస్ సుధీర్ రావు కు బాధిత జర్నలిస్ట్ చింతకుంట సాయికుమార్ తో పాటుకు మద్దతుగా జర్నలిస్ట్ శ్రేణులు పిర్యాదు పత్రం సమర్పించారు ఇట్టి సందర్భంగా జర్నలిస్ట్ జె ఎ సి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ కోశాధికారి మచ్చ శేఖర్ సీనియర్ జర్నలిస్ట్ లు ఎండిముజాఫర్ ,సింగిడి శంకర్,లుఇట్టి సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ సాయికుమార్ పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు తేదీ 24- 01-2025 నాడు అనగా రాత్రి 11 గంటల సమయం నుండి 11-30 మధ్యలో బయట కుక్కలా అరుపు లు బాగా ఉండడంతో ఏంటి దో చూద్దాం గెట్ తీసుకోని బయటకు వచ్చిన ఆయన పై బైక్ మీద వచ్చి మొహానికి మాస్క్ ధరించిన ముగ్గురు వ్యక్తులు అతని పై రాడ్డు లతో దాడి చెయ్యగా అతనికి గాయం అయ్యింది జర్నలిస్ట్ లను మనిషి కంగా శారీరకంగా దెబ్బ తీసే ఇలాంటి దాడులు అన్యాయం అనిపోలీసు విచారణ త్వరితగతిన చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సయ్యద్ రసూల్,వాసం లింబద్రి గంగాధర్ సురేష్ మహమ్మద్ రషీద్, మలావత్వెంకటేష్, ఉమ్మడి విజయ్ కుమార్యాచమనెని కిరణ్ రావు ఏనుగంటి రవి, అనుపురం లింబద్రి గౌడ్,మహ్మద్ షకీర్ గన్నవరం గంగాధర్ కొండ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి బాలెంల తెలంగాణ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల లో వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో సిపి ఆర్, గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన ప్రజా గొంతుక న్యూస్,(జనవరి25) సూర్యాపేట:





సూర్యాపేట: ప్రస్తుత పరిస్థితులలో సిపిఆర్,గర్భాశయ క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. సిపిఆర్, గర్భాశయ క్యాన్సర్ పై శనివారం వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో బాలెంల తెలంగాణ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించి మాట్లాడారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు కార్డియాటిక్ అరెస్ట్ వలన క్షణాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని కార్డియాటిక్ అరెస్ట్ అయిన సమయంలో ఆ వ్యక్తిని ఆసుపత్రికి చేర్చి వైద్య చికిత్స అందించే లోపు ప్రాథమిక చికిత్స అందించాలంటే సిపిఆర్ పై అవగాహన ఉంటే ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చిన వ్యక్తులని కాపాడవచ్చని తెలిపారు. ఇటీవల కాలంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ వస్తుందని గర్భాశయ క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నీల,వైస్ ప్రిన్సిపాల్ నిచిత స్వాతి, వెన్నెల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు, బయ్య, దయాకర్,బయ్య నారాయణ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా , ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ కార్మికులు వీరే

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 25 /భద్రాద్రి కొత్తగూడెం




జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా 76వ రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ అధికారి వి.వి ఎస్.కే కిషోర్ బాబు, ఎస్ఈ (ఎస్.ఎం.ఎం.సి), ఉత్తమ సింగరేణియన్ గా గ్రిద్దలూరు నాగేశ్వరరావు, హెడ్ ఓవర్ మెన్, మరియు ఉత్తమ కార్మికులుగా 1) మిరియాల మురళీకృష్ణ, హెడ్ ఓవర్ మెన్, పద్మావతిఖని 2) సిల్వేరి.రామస్వామి, కోల్ కట్టర్, పద్మావతిఖని 3) ఉండే. లక్ష్మణ రావు, ఏపీ ఫిట్టర్-కమ్-మెకానిక్, జేవిఆర్ ఓసి.%××% 4) కట్ల వెంకటేశ్వర్లు, ఈపి ఆపరేటర్, జేవిఆర్ ఓసి.%××% 5) కె.వి.ఎస్. ఫణి ప్రభాత్, హెడ్ ఓవర్ మెన్, కిష్టారం ఓసి 6) మహమ్మద్ అఫ్రోజ్, ఎం.వి. డ్రైవర్, కిష్టారం ఓసి ఎంపిక చేయడం జరిగింది. వీరిలో ఉత్తమ అధికారి, ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక అయిన వారిని సింగరేణి కార్పొరేట్ లో జరుగు 76వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చే సన్మానం జరుపబడును. అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయబడిన వారిని 26.01.2025న రుద్రంపూర్ ప్రగతివనం నందు ఉదయం 09.30 గంటలకు జరుగు రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతుల మీదుగా సన్మానం జరుగును.




# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే మంత్రి లేకపోతే ముఖ్య మంత్రి అవుతాడు

/మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్న కొండూర్ రోడ్డు గాంధీ పార్క్ లో శనివారం జరిగిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట సదస్సులో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూరాష్ట్రంలోని ఎదురులేని నాయకుడిగా ఎదిగినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే మంత్రి అవుతాడు లేకుంటే ముఖ్యమంత్రి అవుతాడు అని కొనియాడారు. రాజకీయాలలో డబ్బును సంపాదించేందుకు కోసం వచ్చిన వ్యక్తి కాదు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ప్రతిక్షణం ఆయనకు అభివృద్ధి ముఖ్యం 119 నియోజకవర్గాల్లో మునుగోడు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచడం కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో క్రైమ్ రేట్లో అతి తక్కువ క్రైమ్ రేట్ తో ఉన్న ప్రాంత మునుగోడు నియోజకవర్గం దానికి కారణం ఆయన చేపట్టిన బెల్ట్ షాప్ ల షాపుల నిర్మూలన కార్యక్రమం. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని విధంగా పదవికి రాజీనామా చేసి మునుగోడుని రాష్ట్రంలోనే దేశంలోనే తెలిసేలా చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డిమన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్వరలో మంత్రి పదవి రావాలనీ తెలంగాణలో ఆయనకున్న అభిమానులందరూ మరియు మునుగోడు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. చౌటుప్పల పట్టణాన్ని 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. స్థానిక గాంధీ పార్కులో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఏర్పాటుచేసిన స్టాళ్లను, 601 గాంధీ ప్రతిమలను, ప్రదర్శనను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి 100,మంది విద్యార్థుల మధ్య కూర్చుని చరకా తిప్పిన రాజగోపాల్ రెడ్డి గారు అని అన్నారుఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పప్పు రాజు గౌడ్, %జుఇ% జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సురవి నరసింహా గౌడ్, యూత్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన సూర్యపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ కమిటీ

జిల్లా కమిటీ ప్రకటించిన బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి25), సూర్యాపేట:




జిల్లా కేంద్రం లోని మన్నా చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హాజర్య, పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్,రెవ. జి. బాబు రావు,రెవ. వి. యెషయా, రెవ. స్వామి దాసు, రెవ.మీసా దేవసహాయం, రెవ. మేడి పాల్, రెవ. తలకప్పల సుధాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సూర్యాపేట నియోజకవర్గంలోని నాలుగు నియోజకవర్గలనుండి , 23 మండలాల దైవజనులు 250 మంది పాల్గొనీ విజయవంతం చేశారు. కమిటీ అధ్యక్షులు : రెవ.గడ్డం డేవిడ్ రాజు (హుజూర్నగర్ ),వర్కింగ్ ప్రెసిడెంట్ : బిషప్ దుర్గం ప్రభాకర్ (సూర్యాపేట), ఉపాధ్యక్షులు :రెవ జి. ఆర్. అబ్రాహాము (కోదాడ ),ప్రధాన కార్యదర్శి :బ్రదర్ వి. పి. దానియేలు (తుంగతుర్తి ),కోశాధికారి : రెవ. రెమడాల రూబెన్ (సూర్యాపేట ), ఉపాధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,కమిటీ సభ్యులు ఉపాధ్యాక్షులు రెవ.అన్నేపాక రవికాంత్,కార్య వర్గ సభ్యులు రెవ యం. వి. పీటర్,పాస్టర్ బి.జోసెఫ్, పాస్టర్ పి. సామెల్,సహ కార్యదర్శి పాస్టర్ మాతంగి నెహెమ్యా, పాస్టర్ యన్.రాజ్ కుమార్,బ్రదర్ బాబు రావు, రెవ. టి. సైమన్, రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ వి. పిలిఫ్ లను కమిటీ సభ్యులు గాను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెవ. జి. డేవిడ్ రాజు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న పాస్టర్స్ అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ క్రైస్తవుల అభివృద్ధి కొరకు అందరిని కలుపుకొని ముందుకేలతనని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, రెవ. డా గుంటూరు శాంతాయ్య, రెవ. రాజబాబు,రెవ గుగులోతు బాలాజీ నాయక్,తలకప్పల దయాకర్, రెవ. ఉటుకూరి రాజు, పాస్టర్ పాతకోటి జాషువా, పాస్టర్ పెదపంగా ఆమోస్ పాస్టర్ పి. కోర్నెలి,బొజ్జ ప్రశాంత్ కుమార్, యల్క ప్రభాకర్, రెవ. టి. కిరణ్ బాబు, బానోత్ సుధాకర్,రెవ. పి.వి. బోయాజ్, పాస్టర్ పాతకోటి దేవదానం, పాస్టర్ జి.ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ డిజిటల్ పత్రిక
ఆదివారం 26 జనవరి 2025

# రాజు యాదవ్, అఖిల్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన

శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్
ప్రజా గొంతుక /శంషాబాద్



శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, రాజు యాదవ్, అఖిల్ పుట్టినరోజు సందర్భంగా వారికి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ:"పుట్టినరోజు ప్రతి వ్యక్తి జీవితంలో ప్రత్యేకమైన రోజు. ఇది కొత్త ఆశయాలు, ఆత్మవిశ్వాసం, సంతోషం నింపే రోజుగా ఉండాలి. మీకు మంచి ఆరోగ్యం, ఆనందం, మరియు విజయాలను దేవుడు ప్రసాదించాలి" అని ఆకాంక్షించారు. ఈ పుట్టినరోజు వేడుకలో ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని వేడుకలను మరింత ప్రాముఖ్యభరితంగా మార్చారు.

# నేటితో మొదటి క్యాతనపల్లి మున్సిపాలిటీ ఐదు సంవత్సరాలు పూర్తి

## చైర్మన్ వైస్ చైర్మన్ ని కౌన్సిలర్లని సత్కరించిన కమిషనర్ రాజు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



క్యాతనపల్లి మొట్టమొదటి మున్సిపాలిటీ పాలకవర్గం నేటితో ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ గాదే రాజు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసినా రు ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులందరినీ ఆహ్వానించి మున్సిపాలిటీ తరఫున చైర్మన్ జంగం కల వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి కౌన్సిలర్ల కో ఆప్షన్ మెంబర్స్ని ఘనంగా మున్సిపల్ అధికారులు సత్కరించి మెమోరాండాలు అందజేసి వారిని అభినందించినారు ఈ సందర్భంగా కమిషనర్ రాజు మాట్లాడుతూ నేను వచ్చిన కొద్ది నెలలలోనే పాలకవర్గం నాతో వారి వార్డుల్లో అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యమైనందుకు ఎంతో సంతోషంగా ఉంది మీరు ఎప్పుడు కానీ వారి వారి సొంత ప్రయోజనాల గురించి నన్ను ఎప్పుడు అడగలేదు వార్డు సమస్యలపై చర్చించే వారమని పేర్కొన్నారు చైర్మన్ జంగం కళా మాట్లాడుతూ నేను గత 15 సంవత్సరాలుగా ఉద్యమాలు చేసుకుంటూ మూడోసారి అవకాశం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నన్ను కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే చైర్మన్గా ఎన్నుకోవడం నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చినందుకు ఎంతో రుణపడి ఉంటాను ఎమ్మెల్యే వివేక్ సంవత్సరం కాలంలో ఎన్నో అభివృద్ధి పనుల్లో సహకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు నా నలుగురు కూతుళ్ళకి అల్లులకి ఎంతో రుణపడి ఉంటానని నేను ఆర్థికంగా లేకపోయినా నన్ను ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందజేసినారని అలాగే పట్టణ ప్రజలకి అన్ని పార్టీల నాయకులకి ధన్యవాదాలు తెలియజేసినారు వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని దీనికి కారణం మా నాన్న అమ్మ అలాగే నన్ను ప్రోత్సహించిన నా మిత్రులకి వార్డు ప్రజలకి వారికి నేను ఎల్లవేళలా రుణపడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కమిషనర్ రాజుకి ధన్యవాదాలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు వివిధ పార్టీల నాయకులు మున్సిపాలిటీ సిబ్బంది ఆర్పీలు పాల్గొన్నారు

# జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 25:

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి, ఎంఈఓ బుచ్చా నాయక్, ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కులానికి మతానికి భాషలకు ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: జనవరి :25





నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో సీనియర్ బిసి నాయకులు, అనుముల గ్రామ మాజీ ఉప సర్పంచ్, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కొనాల శివయ్య నిన్న రాత్రి గుండెపోటు తో ఆకాల మరణం చెందారు అట్టి విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులు ఆర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి అంత్యక్రియలలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మరియు సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ బాణవత్ బాబురావు నాయక్ యడవెల్లి విజయ్, కిషోర్, బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, రావుల రాము యాదవ్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వివేకానంద స్టాచ్ మెట్ల రిపేరు అభినందనీయం

హమాలి సంఘం వివేకానంద స్టాచ్ మెట్ల రిపేరు చేసిన కృషి నేటి యువతకు ఆదర్శం
కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అమాలి సంఘం ఘనంగా సన్మానం



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహం ప్రధాన చౌరస్తాలో ఉండడం గత కొన్ని రోజుల కిందట వాహనాలు తాకి మెట్లు కూలిపోవడం జరిగింది.ఆ మెట్లు అదేవిధంగా ఉండగా అమాలి సంఘం వారు స్పందించి మెట్లు రిపేరు చేసినారు. ముఖ్యంగా పందులు ఆ విగ్రహం చుట్టు తిరగకుండా జాలి వెల్డింగ్ చేయించడం జరిగింది.వారికి పరిగి పరిరక్షణ సమితి పిఎన్ పిఎస్ ఆధ్వర్యంలో అమాలి సంఘం వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఒక గొప్ప మహనీయుడు విగ్రహం చుట్టు నీటుగా ఉండకపోవడం కూలిపోయిన మెట్లను రిపేర్ చేయడం నేటి యువతకు కనువిప్పు చేసే విధంగా మెట్లు రిపేర్ చేయడం అభినందనీయం.భావితరాలు చూసి నేర్చుకోవాల్సిన సందర్భం. ఇది మహనీయులు చరిత్ర భావితరాలకు అందించే విధంగా వారి విగ్రహాలు కాపాడే బాధ కూడా మన పైన ఉన్నది.అది అమలు సంఘం నిన్న వివేకానంద స్టాచ్ రిపేరు చేసి మంచి చేయడం చాలా అభినందనీయం.వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్,సీనియర్ జర్నలిస్టు శివకుమార్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మాల కృష్ణయ్య గౌడ్,మరియు బాలకృష్ణ,శ్రీనివాస్,రవి,హమాలి సంఘం సభ్యులు,శివాజీ, యూనియన్ అధ్యక్షుడు చాపల రమేష్,కొత్తపేట రాములు,మరియు సభ్యులు జే.అంజిలయ్య,ఎం. అంజయ్య,చాపల ఎల్లయ్య,చాపల శేఖర్,చాపల అంజి,జే.వెంకట్, చేమీల గణేష్,జై.లక్ష్మణ్,ఎం. సాయిలు,చాపల రాములు,చాపల రమేష్,చాపల చిన్నయ్య,ఎం,శేఖర్, గోపాల్,ఎం.నర్సింలు ,నర్సింలు, చాపల మైబు,అందరి సభ్యులతో ఆశీర్వాదంతో శివాజీ అమ్మాలినియర్ సభ్యుల మందిరం పాల్గొన్నారు.

# శంషాబాద్ పురపాలక సంఘం పాలకవర్గం పదవీకాలం ముగింపు కార్యక్రమం

సందర్భంగా కౌన్సిలర్లకు శాలువతో సత్కరించిన మున్సిపల్ కమిషనర్
ప్రజా గొంతుక /శంషాబాద్

శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ కలిసి కౌన్సిలర్లను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ కమిషనర్, చైర్ పర్సన్ మాట్లాడుతూ:"పార్టీలకతీతంగా పని చేయడం ద్వారా మున్సిపాలిటీలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించాం. ప్రజల అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలను ఎల్లప్పుడూ ప్రాముఖ్యంగా తీసుకోవాలి. పదవులు అనేవి తాత్కాలికమే కావొచ్చు, కానీ ప్రజాసేవ నిరంతరం కొనసాగాలి." అని తెలిపారు.మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ,"పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయడం మా ప్రధాన లక్ష్యం. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా ఉపయోగించి ప్రతి వార్డుకు సమాన న్యాయం జరుగుతుందని." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కౌన్సిలర్లు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం... తహసిల్దార్ బి.యాకన్న

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**

ఓదెల మండల కేంద్రంలో తహసిల్దార్ బి.యాకన్న ఆధ్వర్యంలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మోడల్ స్కూల్ నుండి విద్యార్థులతో ఓదెల ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించినారు. తాసిల్దార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,ఓటు తరతరాలుగా గతిని మార్చే సామాన్యుని చేతిలో అస్త్రం, ఓటు తో మన హక్కులను కాపాడుకుందాం , దేశ భవిష్యత్తును నిర్మిద్దాం, ఓటు హక్కును వినియోగించుకుందాం ప్రజాస్వామ్యంలో భాగస్వామ్య మావుధాం సామాన్యునికి ఏకైక ఆయుధం ఓటు. నినాదాలతో ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ ఎండి షబ్బీర్ పాషా, మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ,డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్, వైద్యాధికారి, గ్రామపంచాయతీ సిబ్బంది గోలి చంద్రమౌళి,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ జనవరి 25 ప్రజా గొంతుక.ప్రతినిధి

వలిగొండ మండల పరిధిలోని గోకారం.గ్రామంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ తల్లి నూతి అండాలు అనారోగ్యం కారణాలవల్ల శనివారం మృతి చెందడం జరిగింది విషయం తెలవగానే భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గోకారం గ్రామానికి వెళ్లి నూతి అండాలుకు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బీమా నాయక్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు.కంకల కిష్టయ్య. గరిసే రవి పలుసం సతీష్ గూడూరు శివశాంత్ రెడ్డి బద్దం సంజీవరెడ్డి మార్కెట్ డైరెక్టర్ గుండు దానయ్య కొండూరు భాస్కర్ పబ్బు శ్రీనివాస్. కాసుల కృష్ణ. మాద శంకర్ కాసుల వెంకన్న కొండూరు సాయి. తదితరులు పాల్గొన్నారు



## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

ఏఎస్ఐ సురేందర్ యాదాద్రి భువనగిరిజనవరి 25 ప్రజా గొంతుక ప్రతినిధి.




యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో.డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఏఎస్ఐ సురేందర్ అన్నారు. డాన్ బోస్కో హైస్కూల్లో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాన్ బోస్కో హైస్కూల్లో పిజివి చిట్టీ బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ పి ఎన్ జనార్ధన రావు,హెడ్ కానిస్టేబుల్ ఎస్.కె జానీ పాషా ,ఎస్ కృష్ణమూర్తి ,లింగస్వామి, స్కూల్ ఇంచార్జిలు హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖాదీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవ మాత ఆత్మార్పణ దినోత్సవాలను విజయ వంతం చేయండి

జనవరి 30 వ తేది సాయంత్రం పట్టణంలో భారీ శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణ గా నాసిక్ రామ్ డోల్ బృందం పదివేల, వేల మందితో భారీ ఊరేగింపు ప్రజా గొంతుక న్యూస్,(జనవరి25) సూర్యాపేట:




శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలతో పాటు శ్రీ వాసవి మాల ధారణ వేడుకలు అంగరంగ వైభవంగా ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు సింగరకొండ రవీందర్ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆత్మార్పణ, మాలాధారణ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో మొట్టమొదటిసారిగా ఈ నెల 27 నుండి ఈనెల 31 వరకు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ సింగిరికొండ రవీందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 27 న తే మాలధారణ, వాసవి అమ్మవారికి అభిషేకం, 28 న అమ్మవారికి మహిళలచే కుంకుమార్చన, 29 వ తేది వాసవిమాతకు మహా అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 30 న సూర్యాపేట పట్టణం లో సాయంత్రం 4 గంటలకు పదివేల మందితో కన్నులపండువగా నాసిక్ బృందం చే రామ్ డోల్ కార్యక్రమం, కోలాటాలు,భజన బృందాలచే పెద్ద ఎత్తున కనివిని ఎరుగని రీతిలో శోభాయాత్ర కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.31న శ్రీ వాసవి మాతకు మహాభిషేకం, నవగ్రహ కలశ స్థాపన, హెూమం, పూర్ణాహుతి, మహిళల చే అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాసవి మాత మాలధారణ స్వాములకు దేవాలయంలో ఐదు రోజులపాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, తోట శ్యామ్ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, బిక్కుమళ్ల కృష్ణ, ఈగ దయాకర్, మీలా వంశీ, వెంపటి శభరినాథ్, తల్లా సోమయ్య, వంగవేటి రమేష్, గుండా శ్రీధర్, మంచాల శ్రీనివాస్, యామా సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, తాళ్లపల్లి రామయ్య, గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, చిలుకల స్వాతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)









:ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు.వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు,21లక్షల రూపాయల నకిలీ నోట్లు,నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు,ఒక కారు,ఆటో,తొమ్మిది సెల్ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కృష్ణ,57 సంవత్సరాలు,గ్రామం మోరంపల్లి బంజర గ్రామం,బూర్గంపాడు మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు,కేశవాపూర్ గ్రామం,ఎల్కతుర్తి మండలం,హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య,57 సంవత్సరాలు, కుర్వపేట, వేల్పనూరు గ్రామం,కర్నూలు జిల్లా,4) దరావ్సోత్ శ్రీను,45 సంవత్సరాలు,నక్రిపేట తండా బుర్గాంపాడ్ మండల్,భద్రాద్రి కొతాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ,34 సంవత్సరాలు,నక్రిపేట తండ బూర్గంపాడు మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,6) గుగ్లోత్ వీరన్న,26 సంవత్సరాలు,ముకమామిడి గ్రామం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లేష్, 26 సంవత్సరాలు,కేశవాపూర్ గ్రామం,ఎల్కతుర్తి మండలం,హనుమకొండ జిల్లా.8) ఎర్రగొల్ల అజయ్,25 సంవత్సరాలు,పెద్దపాపయ్యపల్లి గ్రామం,హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం,హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు.ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే అదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు.ఈ ప్లాన్లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు.తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు.ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందితుడ్కైన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్ను అమలు చేసాడు.ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు,నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది.కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడ్కైన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు. నిందితుల ఇద్దరి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు,నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు.ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయ్యాయి.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎస్.ఐ మాధవ్,హెడ్కానిస్టేబుల్ నర్సింగ్ రావు,కానిస్టేబుళ్ళు శ్యాంరాజు,సంజీవ్,సంపత్,హెూంగార్డ్ రాజేందర్లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## 27 నుంచి మార్కెట్లో మిర్చి కొనుగోళ్ళు షురూ

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జనవరి /25



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఈనెల 27 సోమవారం నుంచి మిర్చి కొనుగోళు ్ళ ప్రారంభించనున్నట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. మిర్చి సీజన్ ప్రారంభం కావడంతో కేసముద్రం మార్కెట్ పరిధిలో మిర్చి ఇతర మార్కెట్లకు వెళ్లకుండా రైతులకు మిర్చి విక్రయించుకోవడానికి ఇబ్బందులు లేకుండా కేసముద్రం మార్కెట్లోనే మిర్చి కొనుగోలు చేపట్టనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ మేరకు శనివారం వ్యాపార, రైతు ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.



## కరెంట్ షాక్ తగిలిగేదెమృతి

గండీడ్ జనవరి 25 ప్రజా గొంతుక న్యూస్
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం

కరెంట్ షాక్ తగిలి గేదె మృతి చెందిన ఘటన గండీడ్ మండలం సల్కేర్ పేట్ గ్రామంలో శనివారం నాడు చోటుచేసుకుంది బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సల్కేర్ పేట్ గ్రామానికి చెందిన రస్మల్లె కృష్ణయ్య కు చెందిన గేదె రోజు మాదిరిగా మేత మేయడానికి వదిలాడు గేదె మేతమేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే కిందపడి చనిపోయిందని తెలిపాడు సుమారు 90 వేల విలువ ఉంటుందని ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు

## రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 25

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గర్ల్స్ హాస్టల్ ల జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా విద్యార్థులని ఉద్దేశించి సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మీరు తల్లిదండ్రులకు చెప్పాలని అతివేగంగా వాహనాలు నడపరాలని మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు జాగ్రత్త చాలా అవసరమని తల్లిదండ్రులకు తెలియజేయాలని రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఎస్ఐ పరమేశ్వర్ ,కానిస్టేబుల్స్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




## ఏకాదశి సందర్భంగా స్వామి వారికీ ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములోని శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయంలో ఏకాదశి సందర్భంగా శ్రీ ఆదిమహా విష్ణు స్వామి వారికీ అభిషేకాలు ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించినారు. వివిధ ప్రాంతాలనుండి భారీగా వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు. దేవాలయంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

**భారత చరిత్రలోనే.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ..... భారత రాజ్యాంగాన్ని అందించినటువంటి ఘనత అంబేద్కర్మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, బిజెపి పార్టీ చేవెళ్లే పార్లమెంట్ ఇంచార్జ్ కుండే వెంకటేష్ ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్**



రిపబ్లిక్ డే..... జనవరి 26నే ఎందుకు భారత చరిత్రలో ఆ రోజుకు ఎందుకు అంతటి విశిష్టత రిపబ్లిక్ డే... స్వతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 26న 21 పిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటు, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 20 ఏళ్ల బ్రిటిష్ ల పాలన అనంతరం 1947 ఆగస్టు 15న దేశానికి స్వతంత్రం వచ్చిన 1950వ దశకాలంలోనే భారత్కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు. లోహార్ వేదికగా 1930లో పూర్ణ స్వరాజ్యం తీర్మానం జరిగింది 1947 ఆగస్టు 15న బ్రిటిష్ ల పాలనకు ముగింపు 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా భారత్ వ్యాపారం కోసం దేశానికి వచ్చి ఆంగ్లేయులు.... నాటి భారత వాణి లోని పరిస్థితులను తమకుతమకు అనుకూలంగా మలుచుకుని..... దేశంలోనే అనైక్యతను ఆసరాగా చేసుకుని అక్రమంగా పట్టు సాధించారు. అనేక రాజ్యాలు, సంస్థలుగా ఉన్న భారతవనిని. విభజించు పాలించు విధానం అవలంబించి.... అధికారం హస్త గతం చేసుకున్నారు దాదాపు రెండు శతాబ్దాలకు పైగా ఆంగ్లేయులు పాలనలో ఉన్న భారత మాతకు... సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది దేశ స్వతంత్రం కోసం వేలాదిమంది ధన మాన ప్రాణ త్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.... జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు.అయితే 1947 ఆగస్టు 15న స్వతంత్రం వచ్చిన 1950 వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది.... స్వసంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.....అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు, సరదాగా ఇంటిపట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ దేశ స్వతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధులైన గొప్ప వ్యక్తులను ఈరోజు ఎంతోమంది స్మరిస్తున్నారు? దేశ స్వతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి అసలు రిపబ్లిక్ డే ను జనవరి26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలామందికి తెలియదు. మన భారతదేశానికి 1947 ఆగస్టున 15వ తేదీన స్వతంత్ర లభించింది..... అలాగే 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది..... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లోహార్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు నెహ్రూ సారాధ్యంలో రావి నది ఒడ్డున త్రివర్ణ పథకం ఎగురవేసి భారతీయుల స్వతంత్ర సంకల్పాన్ని బ్రిటిష్టర్లకు గట్టిగా వినిపించారు. అప్పటిదాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మికగా స్వతంత్రం వస్తే చాలు సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి దేశం సమంత రాజ్యాంగ మిగిలిపోయిన పర్వాలేదు అనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలివాన్ వాలాబాగ్ ఉద్దాంతం ఒక్కసారిగా కళ్ళు తెరిపించింది నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్ లాల్ నెహ్రూ, లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్యం తీర్మాన ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆరోజునే స్వతంత్ర దినోత్సవంగా పరిగణించాలని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపునిచ్చింది. అంతటి చరిత్రకా ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సద్దుదేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయిన.... మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి గణతంత్ర దినోత్సవం అమల్లోకి తెచ్చారు.. జనవరి 26 1950 నుంచి బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం. 1935 రద్దయింది. ఆ రోజున భారత్ సర్వసత్త కా, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించింది. స్వసంత్రం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించి నాటి దర్శనీకులు మేధావులు రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేశారు దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ను ఎన్నుకో గా, రాజ్యాంగ రచన ముసాయిదా కమిటీ చైర్మన్గా డాక్టర్ అంబేద్కర్ చైర్మన్ ను నియమించారు. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో అందించారు. అనేక సవరణల అనంతరం 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగం రచనకు పూర్తి ఖర్చు మొత్తం అక్షరాల 64 లక్షల రూపాయలు ఖర్చయింది. భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వం చట్టం మూలాధారం అయినప్పటికీ అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత భారత పౌరులందరికీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి స్వతంత్ర పోరాట అంశాలను నెరవేర్చడానికి రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26 1950 నుంచి అమల్లోకి వచ్చింది ఆ రోజున భారత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛ మానవత్వం,లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేల గణతంత్ర పేరెడ్ కు పోటీగా అదే రోజున సాగు చట్టాలకు వ్యతిరేకంగా భారీ ఎత్తున రైతుల పేరాడు నిర్వహించడం గమనహార్ధం ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రం దినోత్సవం లో రైతులు కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆరోజు స్వసంత్రం తెచ్చింది రైతులే..... ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతం మొక్క మనుగడను కాపాడుతుందని రైతులే అని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు. ఇక తొలి రోజు గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు రాజ్యాంగం అమలై నా తర్వాత ఆయన పాత పార్లమెంట్ దర్బార్ హాల్లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు ఢిల్లీలో కర్తవ్యా ఫత్ వరకు ఐదు మైళ్ళు పొడవునా సాగిన పరేడ్ తర్వాత ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగరవేశారు. విదేశీ పాలన పూర్తిగా అంతరించి. అధికారాన్ని అప్పగించిన గుర్తులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకున్న ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది. కుండే వెంకటేష్ తెలియజేశారు

## జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు

**ఓటు హక్కు స్వేచ్ఛ మానవత్వానికి ప్రతీక బిజెపి పార్టీ బీజేవైఎం మహేశ్వరం మండలం ఉపాధ్యక్షులు మాజీ వార్డ్ సభ్యులు గణపురం మహేందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్**



యువ ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు 2011 లో తొలిసారిగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు . ఇది ఓటు హక్కు మరియు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని జరుపుకునే రోజు .ముఖ్యంగా అర్హులైన ఓటర్ల నమోదును పెంచడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యం.ఇంతకు ముందు ఓటరు అర్హత వయస్సు 21 ఏళ్లు కాగా 1988లో దానిని 18 ఏళ్లకు తగ్గించారు. 1998 నాటి అరవై-మొదటి సవరణ బిల్లు భారతదేశంలో ఓటరు అర్హత వయస్సును తగ్గించింది.భారతదేశ ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా దేశవ్యాప్తంగా 2011 నుండి ఈ దినోత్సవాన్ని జనవరి 25న జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువపై అవగాహన పెంచడం మరియు చురుకైన నిశ్చితార్థాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యాలు. ఎన్నికల ప్రక్రియ. ప్రతి వ్యక్తి ఓటు దేశ భవిష్యత్తుపై ఎలా గణనీయమైన ప్రభావాన్ని చూపగలదో ఇది నొక్కి చెబుతుంది మరియు బాధ్యతాయుతంగా, నైతికంగా మరియు జ్ఞానంతో ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.భారతదేశం ప్రజాస్వామ్య దేశం. ప్రతి పౌరునికి ప్రాథమిక ఓటు హక్కు ఉంది. దేశానికి నాయకత్వం వహించడం, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడం, మార్పు తీసుకురావడం మొదలైనవాటిలో సమర్థుడని భావించే వారినే తన నాయకుడిని ఎన్నుకునే హక్కు అతనికి లేదా ఆమెకు ఉంది. జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశానికి ముఖ్యమైన మూలం. మనం ఎంచుకున్న నాయకుడిలో ఒక్కసారి ఆలోచించండి, మనం ముందుకు వచ్చి సరైన నాయకుడిని ఎన్నుకోకపోతే దేశ ప్రగతికి, అభివృద్ధికి ఆటంకం ఏర్పడి దేశ ప్రజలపై కూడా ప్రభావం పడుతుందని. వివిధ ప్రాథమిక పెద్ద ప్రాజెక్టులు మరియు అనేక విషయాలను నిర్ణయించే దేశం నాయకుడు. ప్రాథమిక వ్యవస్థను సక్రమంగా అభివృద్ధి చేయకపోతే అది రోడ్ల నిర్మాణం, విద్యుత్ కనెక్షన్ సమస్యలు మొదలైన వాటికి దారి తీస్తుంది. అందువల్ల యువత పాల్గొనేలా ప్రోత్సహించాలి మరియు రాబోయే తరానికి తప్పకుండా ఓట్లు వేసే బలమైన నెట్వర్క్ను నిర్మించాలి. ఒక వ్యక్తికి 18 సంవత్సరాలు నిండినప్పుడు, భారత పౌరుడిగా, అతను లేదా ఆమె తనను తాను ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అలాగే, ఎన్నికల సంఘం ప్రతి ఐదేళ్లకోసారి మరియు ఎన్నికల ముందు కూడా ఓటర్ల జాబితాలను సవరిస్తుంది. ఓటు వేసే సమయంలో ఓటర్ ఐడీని తీసుకెళ్లాల్సిన అవసరం లేదు, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ మొదలైన వాటిని తీసుకెళ్లవచ్చు.అందువల్ల, యువతలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం జనవరి 25 న భారతదేశంలో జరుపుకునే ముఖ్యమైన రోజు జాతీయ ఓటర్ల దినోత్సవం. తద్వారా వారు బాధ్యతాయుతమైన వ్యక్తికి ఓటు వేసి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవచ్చు.

## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)











ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. లశనివారం, ఓటరు అవగాహన కార్యక్రమ ర్యాలీ ని స్థానిక పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా స్టేడియం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.లఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికలు చేపట్టామన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు.జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ ఏడాది థీమ్ వచ్చేసి నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ సూర్ (%చీశీష్ట్రఱఅస్త్ర శ్రీఱసెవ ఎశీఱఅస్త్ర.. × ఎశీవ టశీతీ ూబతీవ%) అనే నినాదంతో ప్రజాస్వామ్యంలో ఓటుకు మించి ఏదీ లేదు.. ఖచ్చితంగా నేను ఓటు వేస్తాను అనే ఉద్దేశమని పేర్కొన్నారు.భారతదేశం.. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారురాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు.లజిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ సిటిజన్స్ ను పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు.బూత్ స్థాయి సిబ్బందికి మొమెంటో లతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. వ్యాసరచన, వక్తృత్వ రంగోలి పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రము, షీల్డ్ బహుమతులు అందించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బందినీ ప్రశంసా పత్రం తో సత్కరించారు. ఓటరు దినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. లఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్ డిఆర్ఓ, భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ విభాగం డిప్యూటీ తాహసిల్దార్ నవీన్, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సీనియర్ సిటిజన్స్ , వివిధ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.